Assemblies Of The Living Elohim (1. Tim 3:15) India presents............

మృదువైన మాట క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01/2009-2011**
Valid upto 12/2011
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**

To :

Editor & Publisher :
Bro. I$AAC E. KUSUMA
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph: 98493 85038

VOLUME : 13 CHESHVAN-KISLEV-TEVETH 5770 (OCT-NOV-DEC 2009) PAGES:4 ISSUE 148-150

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# డిసెంబర్ 25న ఎవరు పుట్టారో మీకు తెలుసా?

డిశెంబర్ నెల వస్తుండగానే మనకు తరచుగా వినిపించే మాట క్రిస్టమస్. "మాస్సె క్రిష్ట" అను రెండు లాటిన్ పదములనుండి క్రిస్టమస్ అనే మాట వచ్చింది. క్రిస్టమస్ అనగా క్రిస్టోస్ మాస్ అంటే **"సూర్యదేవుని పండుగ"** అని అర్థం, ఈ తప్పుడు పండుగను క్రీ॥శ 354లో లైబేరియస్ మరియు కాన్‌స్టంటైన్ చక్రవర్తి మొదలగువారు డిశెంబర్ 25న క్రీస్తు జన్మదినంగా చేయాలని సంఘాలకు ఆదేశించారు. అపోస్తలులు ఎవరూ దీనిని ఆచరించలేదు. మెస్సీయ ఆచరించమని బైబిలులో ఎక్కడా ఆజ్ఞాపించలేదు. ఎన్‌సైక్లోపీడియాలన్నీ ఇది క్రైస్తవుల / యూదుల పండుగ కాదని ఖండిస్తున్నవి.

The Roman Bishop Liberius is said to have chosen Dec. 25 as the birthday of Jesus in about 350 A.D. In 360 A.D Emperor Constentine, follower of Mithras, converted to Christianity after seeing a vision of a cross of light against the sun with a sign that said. By this sign shall you conquer. He conquered Rome, established Christianity as the state religion and declared December 25th the birthday of Christ. He also introduced sunday as a holy day in a new seven day week.

నిమ్రోదు తన తల్లియైన సెమిరామిస్‌తో అక్రమ సంబంధం వలన అతని మరణానంతరము తమ్మూజు అను బిడ్డను కనినది. ఈ సెమిరామిస్ (ఆకాశపురాణి) నిమ్రోదు మరణానంతరం ఆత్మరూపిగా సంచరించుచున్నాడనియు, చనిపోయి సూర్యునిలో ఐక్యమైపోయిన నిమ్రోదు తన గర్భం ద్వారా తన ప్రజలను ఏలుటకు వచ్చుచున్నట్లుగాను, ఎండిపోయిన ఒక మొద్దునుండి సతతహరిత వృక్షము (ఇదే క్రిస్మస్ చెట్టు) మొలిచినట్లును ఆపచ్చని చెట్టు క్రిందనున్న బాలునికి ప్రజలందరూ కానుకలు అర్పించుచుండుటయు, ఆపచ్చని వృక్షమును ఆరాధన స్థలమందుంచిన యెడల నిమ్రోదు దీవెనలు ఉంచుననియూ కలగని ప్రజలకు బోధించినది. డిశెంబర్ 24రాత్రి తమ్మూజు పుట్టగా డిశెంబర్ 25న అతనికి T-Mass (Tammuz-Mass) అను పేరుతో పండుగ జరుపమొదలిడిరి. అంతకు ముందు ఇది యూలీ పండుగ తరువాత ఇదే పండుగ X-Mass. అటుతరువాత రోమన్ కథోలిక్ మత గురువులు ద్వారా XT-Mass (Christ-Mass) క్రిస్టమస్‌గా అవతారమెత్తింది.

"సిరి" అనే ఒకామె ఇచ్చిన చరిత్ర సారాంశంలో యూరఫ్ వాళ్ళు తమవైన ఆచారాలను, సాంప్రదాయాలను క్రైస్త్వంలో కలిపేసారు. విగ్రహారాధికులైన/అన్యులైన సూర్యదేవుని పండుగను యేసు పుట్టుకకు మెలిపెట్టి ఆచరిస్తున్నారు.

**దీపాలు, కొవ్వొత్తులు** :- ధీర్ సాంప్రదాయంలో ఇవి సూర్యునికి గుర్తు.

**క్రిస్మస్ తాత :-** 5వ శతాబ్దానికి చెందిన సన్యాసి నిలోలాస్ డచ్ దేశస్థుడు. ఇతనికి పిల్లలంటే ఇష్టం. పేద పిల్లలకు బహుమతులు ఇచ్చేవాడు. ఈయనకు సెయింట్ నికోలాస్ అని పేరు. డచ్ భాషలో దీనిని సాంట్ నిక్లాస్ అని ఉచ్చరిస్తారు. అదే "శాంతాక్లాజ్" గా మారిపోయింది.

**క్రిస్టమస్ ట్రీ :-** ఇది జర్మనీలో పుట్టిన ఆచారం 8-9 శతాబ్దాలలో సెయింట్ బొనిఫెస్ అనే క్రైస్తవ సన్యాసి ఫిర్ చెట్టుకొమ్మలతో "క్రిస్మస్ చెట్టు" మొట్టమొదటిసారిగా తయారుచేసాడు. భూతప్రేతాలు రాకుండా పచ్చనిచెట్లతో అలంకరించుకొనే ఆచారం యూరఫ్‌లో ఉంది.

**గ్రీటింగ్ కార్డు :-** 1843లో జాన్ కాలకట్ హొర్స్లే అనే ఇంగ్లిష్ చిత్రకారుడు మొట్టమొదటిసారిగా క్రిస్టమస్ కార్డు తయారుచేసాడు. ఆ సంవత్సరము వెయ్యికార్డులు మాత్రమే లండన్‌లో అమ్ముడయ్యాయి.




**1843లో జాన్ కాల్‌కట్ హొర్స్లే తయారుచేసిన మొట్టమదటి క్రిస్మస్ గ్రీటింగ్ కార్డు**

In 1843 an edition of 1,000 of these Christmas cards was placed on sale in London. They were printed in lithography by Jobbins of Warwick Court, Holborn, London, and hand-colored by a professional "colourer" named Mason.

The sending of greeting cards at Christmas began in the Victorian era. Although wood engravers produced prints with religious themes in the European Middle Ages, the first commercial Christmas and New Year's card is believed to have been designed and printed in London, England in 1843. In 1843 an edition of 1,000 of these Christmas cards was placed on sale in London. They were printed in lithography by Jobbins of Warwick Court, Holborn, London, and hand-colored by a professional "colourer" named Mason.

John Callcott Horsley (born 1817–died 1903), a British narrative painter and a Royal Academician, designed the very first Christmas and New Year's card at the request of his friend Sir Henry Cole (the first director of the Victoria and Albert Museum). Cole suggested the idea of a specially designed form of greeting to send to friends at Christmas. In 1843 an edition of 1,000 of these Christmas cards were printed and placed on sale in London. They were printed in lithography by Jobbins of Warwick Court, Holborn, London, and hand-colored by a professional "colourer" named Mason. The cards were published under Sir Henry Cole's nom de guerre, "Felix Summerly"–by his friend Joseph Cundall, of New Bond Street.

**కారల్స్ :-** యివి ప్రాచీన గ్రీకు నాట్యం కోరాలిస్‌లోనుండి పుట్టింది. ఫ్రెంచి వారు వేణు వాద్యాన్ని తీసేసి పాటను బోధించారు. అవే కీర్తనలు (కారల్స్)గా ప్రచారంలోకి వచ్చాయి.

**నక్షత్రం :-** కూడా అన్యఆచారాలలో ఒకటి. ఇది సూర్యదేవుని జన్మదినం (వాటిలస్ ఇన్ విక్టీ) ఇది చరిత్ర చెపుతున్న సాక్ష్యం.

ఇక క్రైస్తవ బోధకుల అబద్దాలంటారా? లూసీఫర్‌గాడ్ని మించిపోయారు. ఆది అపోస్తలుల అనంతరం అనేకమంది అబద్ధ బోధకులు (మత్తయి 24:11, 1యోహాను 4:1) బయలుదేరి అనేకమందిని (మత్తయి 7:13) మోసపర్చుచూ నాశనమునకు నడుపుచున్నారు. ఈ అనేకులు ఒకానొక దినమున మేము నీ నామంలో ప్రార్థించలేదా? నీ నామంలో దయ్యములను వెళ్ళగొట్టలేదా, మేము నీ ప్రజలమే గదా అని అంటారు. అయితే పరమతండ్రి అంటున్నాడు–**"అక్రమము చేయువారలారా మీరెవరో నేనెన్నడును ఎరుగునని"** వారితో చెప్పును. ఎందుకంటే క్రమము కానిదానిని వెంబడించువారు పరలోకం చేరరు. మత్తయి 7:21,22,23 అవి గ్రీటింగ్ కార్డులు కాదు వాక్యం తెలియకుండా చీట్ చేస్తున్న చీటింగ్ కార్డులు. క్రిస్టమస్ క్యాసెట్లు "ఏమి తెచ్చావు క్రిస్మస్ తాతా?" బైబిల్లో ఎక్కడున్నాడో ఈ తాతను కాస్త చూపించమని ఆ రచయితను అడగండి. చర్చిలోను, క్యాసెట్లలోను, రేడియోల్లోను, టి.విల్లోను, పత్రికల్లోను ఎలా మోసం చేస్తూ ప్రసంగాలు చేస్తున్నారో ప్రజలే తెల్సుకోవాలి. లోలోపల ఐక్యత లేకపోయినా **"ఐక్య క్రిస్మస్"** కి మాత్రం వీరి ఐక్యత చూస్తుంటే మెస్సీయను మ్రానుకెక్కించండి అని ఏక కంఠంతో కేకలు వేసిన వారి ఐక్యత వలె ఉంటుంది. తప్పుడు పనులు చేయడానికి ఉన్నంత ఐక్యత మంచికిలేదు. తప్పుడు ప్రచారానికి జనం ఎక్కువే ఉంటారు. (యిర్మీయా 20:10) మెస్సీయ $33^{1/2}$ సం॥లు ఈ లోకంలో జీవించాడనీ, $3^{1/2}$ సం॥లు సేవ చేసాడని చెపుతారు గదా? మరి డిశెంబర్ 25న పుడితే ఆయన మరణం వీరి బోధ ప్రకారం 6 నెలల తర్వాత అయిన జూన్ 25న వీరికి గుడ్‌ఫ్రైడే రావాలి గదా! మీ చరిత్రలో ఎప్పుడైనా వచ్చిందా? అక్కడా మోసమే, అదీ మోసమే. గుడ్‌ఫ్రైడే ఈస్టర్–సన్‌డే మోసాన్ని కూడా మీరు గుర్తించాలి. ఇక సంస్థానాధిపతులు, రెవరెండ్లు, బిషప్పులు, డాక్టర్లు, సూపర్‌వైజర్లు, పాస్టర్లు, సువార్తికులు. వీరి బోధలు వింటుంటే భలే హాస్యాస్పదంగా ఉంటాయి. "గొఱ్ఱెల కాపరులు మంట కాచుకుంటున్నారట, అది చలికాలమట, పశువులశాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందట", మరి ఎక్కడ ఉన్నాయో ఈ ఘోరమైన అబద్ధములు? ఏ బైబిలులో చదివారో ఈ పచ్చి అబద్దాలు?

1. మంట కాచుకుంటున్నారా? మంద కాచుకుంటున్నారా? లూకా 2:8
2. చలికాలమా? ఎక్కడుంది ఈ మాట బైబిల్లో? రిఫరెన్సు చూపించండి. (అసలు చలికాలం, చలిమంట మార్కు 14:67, లూకా 22:55, యోహాను 18:18లో ఉంది. అది 6 నెలల తరువాతైన నీసాను మాసం (మార్చి ఏప్రిల్) నెలల మధ్యలో వస్తుంది.
3. పశువులశాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందా? లూకా 2:6,7లో అలాగే వ్రాసివుందా?

**అయితే మరి మెస్సీయ ఎప్పుడు పుట్టాడు అంటారా! చాలా సింపుల్.**

పస్కా పశువునకు సాదృశ్యమైన మెస్సీయ (1కొరింథీ 5:7) బైబిలు మొదటి నెలయైన నీసాను/అబీబు 14వ తేదీన చనిపోయాడు. ఇక్కడనుండి 6నెలలు క్రిందికి వెళితే అదే ఆయన జననం. ఆయన మరణదినం బైబిలు మొదటి నెలయైన నీసాను 14వ తేదీ. ఆయన ఈ భూలోకంలో జీవించిన కాలం $33^{1/2}$ సం॥లు అంటే ఆయన మరణానికి–జననానికి 6నెలల వ్యత్యాసం ఖచ్చితంగా ఉంటుంది. ఆ లెక్క ప్రకారం నీసాను 14న ఆయన చనిపోతే ఏతానీము 15వ తారీఖున ఆయన జన్మదినమవుతుంది. అది బైబిలు నెలల ప్రకారం ఏతనీమనే ఏడవ నెల 15వ తేదీ పౌర్ణమి. అదే పర్ణశాలల పండుగ మొదటిదినం.

| | | | |
|---|---|---|---|
| 1వనెల | నీసాను 14 | ఎస్తేరు 3:7 | మరణం |
| 2వనెల | జీఫ్ | 1రాజులు 6:1 | |
| 3వ నెల | సీవాను | ఎస్తేరు 8:9 | |
| 4వ నెల | తమ్మూజు | జెకర్యా 8:19 | 6నెలల గ్యాప్ |
| 5వ నెల | అవ్ | యిర్మీయా 52:12 | |
| 6వ నెల | ఏలూలు | నెహెమ్యా 6:15 | |
| 7వ నెల | ఏతనీము 15 | 1రాజులు 8:2 | జననము |

ఏతనీమనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్–అక్టోబర్ నెలలో వస్తుంది. ఎపుడూ డిశెంబర్‌లో రాదు. మోసపోకుడి. యావె వెక్కిరింపబడడు. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. గలతీ 6:7 అబద్ధబోధకుల క్రిస్మస్ నుండి బయటకు రండి. వారి పాపంలో పాలిభాగస్తులు కాకుడి.

**క్రిస్టమస్ డిశెంబర్ 25 బబులోను ఆచారం.**
**యేసుక్రీస్తు నామము బబులోను భాషాంతరము**
**గుడ్‌ఫ్రైడే- ఈస్టర్ సన్‌డే బబులోను ఆచారం**
**విగ్రహారాధన బబులోను ఆచారం**
**జానస్ జాతర జనవరి 1 బబులోను ఆచారం**
**లెంట్ దినములు బబులోను ఆచారం**
**ఆదివారం ఆరాధన బబులోను ఆచారం**
**బబులోను ఆచారములను విడచి రండి!**

**ఎడిటర్ నోట్**

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 50/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.

Isaac E. Kusuma
Online A/C No. 10664134898
Bank Code 0885
SBI, Narsapur, W.G.Dt

Isaac E. Kusuma
Online A/C No. 10025001028
Bank Code 0361
Andhra Bank, Malikipuram

# యషువ మెస్సీయ జన్మదినం

డిశెంబరు 25న మెస్సీయ పుట్టలేదనే సంగతి క్రిస్ట్‌మస్ గురించి బోధించేవారికి, ఆచరించేవారికి తెలుసు .బైబిలు వాక్యాధారములు ఏమీలేవు. ఇది కేవలం రోమన్ కథోలిక్కులు గుడ్డిగా ప్రవేశపెట్టినదే గాని, చారిత్రాత్మక ఋజువులుగాని వాక్యాధారములుగాని లేవు. గనుక డిశెంబర్ 25 అనునది 100% సాతాను బోధ. ఇది సాతాను బోధకుల ఆచార సంప్రదాయం మాత్రమే. ఆది అపోస్తలులకు క్రిస్మస్ పండుగ తెలియదు, వారు చేయలేదు.

అయితే బైబిల్లో ఆయన జననమునకు ఆధారములు ఉన్నవి దయతో క్రింది భాగములోని పటమును జాగ్రత్తగా పరిశీలించమనవి చేయుచున్నాను. బాప్తీస్మమిచ్చు యోహాను, యషువ మెస్సీయ యొక్క జనములు ఎలా ముడిపడియున్నవో, అది ఎలా వేద సమ్మతమో గ్రహించగోరుచున్నాము.

జెకర్యా **"అబీయా"** తరగతికి చెంది యాజక క్రమము జరిగించుచుండగా యావెదూత వచ్చి అతనితో మాట్లాడినట్లుగా మనం లూకా 1:5–23 నందు చదవగలము.

రాజైన దావీదు యాజకులను 24 తరగతులుగా విభజించినట్లు 1దిన 24:7–18 ఋజువుపర్చుచున్నది.

అందులో **అబీయా** తరగతి ఎనిమిదవ పక్షమునకు వచ్చుచున్నది అంటే ఈ జెకర్యా యూదుల నాల్గవ నెలయైన తమ్మూజు 16వ తేదీనుండి 29వ తేదీ వరకు అతను తన యాజకత్వం జరిగించవలసియున్నాడు. జరిగించుచున్న సందర్భములోనే యావెదూత యోహాను యొక్క జననమును గూర్చి తెలిపినాడు.

తన యాజకత్వం ముగించుకొని అవ్ అను ఐదవ మాసము 1వ తేదీకి ఇల్లు చేరినాడు. లూకా 1:23 అదే రోజు తన భార్యయైన ఎలిసబెతు గర్భము ధరించి అయిదు నెలలు ఇతరులకు కంటపడకుండెను. లూకా 1:24,25

ఎలీసబెతుకు ఆరవ నెల సమయంలో కన్య మరియకు మెస్సీయ జననవార్త గబ్రియేలను యావె దూత ద్వారా తెలుపబడెను. లూకా 1:26–38 వైద్య శాస్త్ర రీత్యా మగశిశువు 280 దినములకు జన్మించును. వీరి నెలల తారతమ్యమును సమయమును గమనించండి.

### ఎలిసబెతు

| | | | |
|---|---|---|---|
| 1. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 2. | 6వ నెల | ఏలూలు | 29 దినములు |
| 3. | 7వ నెల | ఏతనీము | 30 దినములు |
| 4. | 8వ నెల | బూల్ | 29 దినములు |
| 5. | 9వ నెల | కిస్లేవు | 30 దినములు |
| 6. | 10వ నెల | టెబేతు | 29 దినములు |
| 7. | 11వ నెల | శెబాటు | 30 దినములు |
| 8. | 12వ నెల | అదారు | 29 దినములు |
| 9. | 1వ నెల | నీసాను | 30 దినములు |
| 10. | 2వ నెల | జీవ్ | 14 దినములు |
| | | | 280 దినములు |

బాప్తీస్మమిచ్చే యోహాను బైబిల్ క్యాలెండర్ ప్రకారం 2వ నెలయైన జీవ్ (ఏప్రిల్-మే) 14వ తేదీన జన్మించాడు.

### కన్య మరియ

| | | | |
|---|---|---|---|
| 1. | 10వ నెల | టెబేతు | 29 దినములు |
| 2. | 11వ నెల | శెబాటు | 30 దినములు |
| 3. | 12వ నెల | అదారు | 29 దినములు |
| 4. | 1వ నెల | నీసాను | 30 దినములు |
| 5. | 2వ నెల | జీవ్ | 29 దినములు |
| 6. | 3వ నెల | సీవాను | 30 దినములు |
| 7. | 4వ నెల | తమ్మూజు | 29 దినములు |
| 8. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 9. | 6వ నెల | ఏలూలు | 29 దినములు |
| 10. | 7వ నెల | ఏతనీము | 15 దినములు |
| | | | 280 దినములు |

యషువ మెస్సీయ బైబిలు క్యాలెండర్ ప్రకారం ఏడవ నెలయైన ఏతానీము (సెప్టెంబర్-అక్టోబర్) 25వతేదీన జన్మించాడు.

**ఏతనీమ్ అనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వస్తుంది. ఎన్నడూ డిశెంబర్‌లో రాదు. గనుక డిశెంబరు25న మెస్సీయ పుట్టలేదని వాక్యము చెప్పుచున్న నగ్న సత్యము మీకు వాక్యం కావాలా? సాతాను ఆచారం కావాలా? మీరే నిర్ణయించుకోండి.**

## యషువ మెస్సీయ జననము తెలుపు పట్టీ, ఇంగ్లిష్ నెలలు, తెలుగు నెలలుకి సరిపోవు హెబ్రీ నెలలు (బైబిల్ నెలలు)

| మార్చి-ఏప్రిల్ | ఏప్రిల్-మే | మే-జూన్ | జూన్-జూలై | జూలై-ఆగస్ట్ | ఆగస్ట్-సెప్టెంబర్ | సెప్టెంబర్-అక్టోబర్ | అక్టోబర్-నవంబర్ | నవంబర్-డిశెంబర్ | డిశెంబర్-జనవరి | జనవరి-ఫిబ్రవరి | ఫిబ్రవరి-మార్చి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చైత్రము | వైశాఖము | జ్యేష్ఠము | ఆషాడము | శ్రావణము | భాద్రపదము | ఆశ్వయుజము | కార్తీకము | మార్గశిరము | పుష్యము | మాఘము | ఫాల్గుణము |
| 1వ నెల 30<br>1దిన॥ 27:2 | 2వ నెల 29<br>1దిన॥ 27:4 | 3వ నెల 30<br>1దిన॥ 27:5 | 4వ నెల 29<br>1దిన॥ 27:7 | 5వ నెల 30<br>1దిన॥ 27:8 | 6వ నెల 29<br>1దిన॥ 27:9 | 7వ నెల 30<br>1దిన॥ 27:10 | 8వ నెల 29<br>1దిన॥ 27:11 | 9వ నెల 30<br>1దిన॥ 27:12 | 10వ నెల 29<br>1దిన॥ 27:13 | 11వ నెల 30<br>1దిన॥ 27:14 | 12వ నెల 29<br>1దిన॥ 27:15 |
| నీసాను<br>ఎస్తేరు 3:7 | జీవ్<br>1రాజులు 6:1 | సీవాను<br>ఎస్తేరు 8:9 | తమ్మూజు<br>జెకర్యా 8:19 | అవ్<br>ఎజ్రా 7:9 | ఏలూలు<br>నెహెమ్యా 6:15 | ఏతనీము<br>1రాజులు 8:2 | బూల్<br>1రాజులు 6:38 | కిస్లేవు<br>నెహెమ్యా 1:1 | టెబేతు<br>ఎస్తేరు 16 | శెబాటు<br>జెకర్యా 1:7 | అదారు<br>ఎస్తేరు 3:7 |

### రాజైన దావీదు ద్వారా సంవత్సరమునకు 24 తరగతులుగా విభజించబడిన యాజకులు వారి పక్షకాలములు 1దినవృత్తాంతములు 24:7-18

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యెహోయారీబు | యెదాయా | హారీము | శెయొరీము | మల్కీయా | మీయామిను | హక్కోజు | **అబీయా** | యేషూవ | షెకన్యా | ఎల్యాషీబు | యాకీము |
| 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 |
| | | | | | | | లూకా 1:5<br>లూకా 1:8 | ఎలీసబెతుకు<br>మొదటినెల | | ఎలీసబెతుకు<br>రెండవ నెల | |

| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| హుప్పా | యెషెబాబు | బిల్గా | ఇమ్మేరు | హెజీరు | హప్పిస్సేను | పెతహయాకు | యెహెజ్కేలు | యాకీను | గామూలు | దెలాయ్యా | మయజ్యా |
| 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 |
| ఎలీసబెతుకు<br>మూడవ నెల | | ఎలీసబెతుకు<br>నాలుగవ నెల | | ఎలీసబెతుకు<br>ఐదవ నెల | | ఎలీసబెతుకు<br>ఆరవ నెల | | ఎలీసబెతుకు<br>ఏడవ నెల | | ఎలీసబెతుకు<br>ఎనిమిదవనెల | |
| | | | | | | కన్యమరియకు<br>మొదటి నెల | | కన్యమరియకు<br>రెండవ నెల | | కన్యమరియకు<br>మూడవ నెల | |

ఎలీసబెతుకు తొమ్మిదవ నెల | ఎలీసబెతుకు పదియవనెల (14వ తేదీకి 280 రోజులు)

కన్యమరియకు నాల్గవ నెల | కన్యమరియకు ఐదవ నెల | కన్యమరియకు ఆరవ నెల | కన్యమరియకు ఏడవ నెల | కన్యమరియకు ఎనిమిదవనెల | కన్యమరియకు తొమ్మిదవ నెల | కన్యమరియకు పదవనెల (15వ తేదీకి 280 రోజులు)

Designed by-
*Bro Isaac E. Kusuma*

**ఎలీసబెతు అవ్ అనే ఐదవ నెలలో గర్భం ధరించి జీవ్ అనే రెండవ నెల 14వ తేదీకి 280 రోజులు పూర్తి చేసుకుని బాప్తీస్మమిచ్చే యోహానుకు జన్మనిచ్చింది.**

**కన్య మరియ టెబేతు అనే పదవ నెలలో గర్భం ధరించి ఏతనీము/టిష్రి అనే 15వ తేదీకి 280 రోజులు పూర్తిచేసుకుని లోకరక్షకుడైన యషువ మెస్సీయకు జన్మనిచ్చింది**

# ఈ క్రొత్త సంవత్సరము ఎవరిది? ఎవరు ప్రవేశపెట్టారు?

ఈ లోకాధికారి సాతాను. వాడు సర్వలోకమును మోసపుచ్చుచున్న మోసగాడు ప్రకటన 12:9 ఈ కంప్యూటర్ యుగంలో కూడా ఏర్పాటు చేయబడిన విశ్వాసులను సహితం మోసం చెయ్యగలుగుతున్నాడంటే ఆశ్చర్యపడనవసరం లేదు. వాడు నీతి పరిచారకుల వేషం ధరించి పాస్టర్లలాగ, రెవరెండ్‌ల్లాగ, అపోస్తలులుగా, ప్రవక్తలుగా, అబ్బో బైబిలు బోధకుల్లా బైబిల్ చేతపట్టి ప్రజల్ని మోసం చేస్తున్నాడు. వాడొక పెద్ద డూప్లికేట్ బోధకుడు. సంస్థలను నడిపిస్తున్న అధిపతి. కూలిబోధకులకు జీతాలిచ్చి సంస్థల్లో పోషిస్తున్న సంస్థానాధిపతి. ఈ డినామినేషన్ల అన్నింటికీ వాడే శిరస్సు. వీడు రెవరెండ్‌గాను, బిషప్‌గాను, సూపర్‌వైజర్‌గాను అనేక సంఘాలను నాశనానికి నడిపిస్తున్న బైబిల్ బోధకుడు. వీడి బోధ అంతా బైబిల్‌కి వ్యతిరేకమే. బైబిల్ పట్టుకున్న తండోపతండ జనసమూహములను వాడి కుయుక్తి, కుట్ర ఆలోచనలతో దారితప్పించివేస్తున్నాడు. బైబిల్లో పరమతండ్రి యిచ్చిన క్యాలెండరు ఉంది. దానికి డూప్లికేట్ క్యాలెండర్ జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబర్, నవంబర్, డిశెంబర్. ఈ డూప్లికేట్ క్యాలెండర్ ద్వారా అసలు క్యాలెండర్‌ని ప్రజలకు అందనివ్వకుండా చేస్తున్నాడు. దానికి బైబిల్ పట్టుకొని బోధలు చేస్తున్న ఈ దొంగ బోధకులంతా దాసోహం చేస్తున్నారు. జనవరి క్రొత్త సంవత్సరము అని గాని, సంవత్సరానికి మొదటి నెల జనవరి అని గాని బైబిలు బోధించుటలేదు అట్లు బోధించే బోధకులందరూ సాతాను ఉచ్చులో ఉన్నవారే. చూడండి బైబిల్లో ఉన్న క్యాలెండర్. (www.hebcal.com)

| బైబిల్ నెలలు | దినములు | రిఫరెన్సు | లోక-క్యాలెండర్ |
|---|---|---|---|
| 1వనెల నీసాను/అబీబు | 30 దినములు | ఎస్తేరు 3:7 | మార్చి-ఏప్రిల్ |
| 2వనెల జీఫ్/ఇయ్యార్ | 29 దినములు | 1రాజులు 6:1 | ఏప్రిల్-మే |
| 3వనెల సీవాను | 30 దినములు | ఎస్తేరు 8:9 | మే-జూన్ |
| 4వనెల తమ్మూజు | 29దినములు | జెకర్యా 8:19 | జూన్-జూలై |
| 5వనెల అవ్ | 30 దినములు | యిర్మీయా 52:12 | జూలై-ఆగష్టు |
| 6వనెల ఏలూలు | 29 దినములు | నెహెమ్యా 6:15 | ఆగష్టు-సెప్టెంబర్ |
| 7వనెల ఏతనీము/టిష్రి | 30 దినములు | 1రాజులు 8:2 | సెప్టెంబర్-అక్టోబర్ |
| 8వనెల బూలు/మార్హెసెవాన్ | 29 దినములు | 1రాజులు 6:38 | అక్టోబర్-నవంబర్ |
| 9వనెల కిస్లేవు | 30 దినములు | జెకర్యా 7:1 | నవంబర్-డిశెంబర్ |
| 10వనెలటెబెత్ | 29 దినములు | ఎస్తేరు 2:16 | డిశెంబర్-జనవరి |
| 11వనెలశెబాటు | 30 దినములు | జెకర్యా 1:7 | జనవరి-ఫిబ్రవరి |
| 12వనెలఆదారు | 29 దినములు | ఎస్తేరు 3:13 | ఫిబ్రవరి-మార్చి |

1. నీ ఎలోహీం అయిన యావె యొక్క కన్నులు సంవత్సరాది (నీసాను/అబీబు1 నుండి) మొదలుకొని సంవత్సరాంతము (ఆదారు 29వరకు) ఎల్లప్పుడూ దానిమీద ఉండును. ద్వితీ 11:12
2. సంవత్సరమును దయాకిరీటమును ధరింపజేసియున్నావు. కీర్తనలు 65:11
3. నెలలో ఈ నెల మీకు మొదటిది ఇది మీ సంవత్సరమునకు మొదటి నెల నిర్గమ 12:2
4. నీసాను మాసమున అనగా ప్రథమ మాసమున ఎస్తేరు 3:7
5. అబీబును నెలను ఆచరించి నీ ఎలోహీం అయిన యావెకు పస్కా పండుగ జరిగింపవలెను ద్వితీ 16:1

ప్రియ సహోదరుడా, సహోదరీ!

లేఖనములపరంగా ప్రపంచానికి సూర్యుడు ఒక్కడే, చంద్రుడు ఒక్కడే, వాటివలననే సూచనలు, కాలములు, దినములు, వారములు, నెలలు, సంవత్సరములు లెక్కించబడుచున్నవి. ఆదికాండం 1:14-18

నెలపొడుపు(The Beginning of the Months) ద్వారా నెల ఆరంభమగుచున్నది(సంఖ్యా 10:10, 28:11) సూర్యాస్తమయమునుండి సూర్యాస్తమయము వరకు ఒక దినము అంటే 24 గంటలు (ఆది 1:5+లేవీయ 23:32+నెహెమ్యా 13:19), వారమునకు ఏడు దినములు (ఆది 1:5,8,13,19,23,31 +2:2) నెలకు 30, 29 దినములు. సంవత్సరమునకు 12 నెలలు, (1దిన 27:2,4,5,7,8,9,10,11,12,13,14,15) దినమునకు 24 గంటలు(యోహాను 11:9) ఇది బైబిలు చెపుతున్న నగ్న సత్యము. పాపం ఈ దొంగబోధకులు చాలా తేలికగా చెప్పేస్తున్నట్లు "జనవరి అంటే సంవత్సరాది కాదు. (సంవత్సరాది అంటే నీసాను/అబీబును) సంవత్సరాంతము అంటే డిశెంబరు కాదు. (సంవత్సరాంతము అంటే ఆదారును సూచిస్తుంది) సాతానుగాడు సూపర్ డూప్లికేట్. వాడి బోధకులు చేసేది అంతా అదేపని. (2.కొరింథీ 11:14) ఉదాహరణకి ఒక్క విషయం: 1రాజులు 12:32 ఇక్కడ సాతానుగాడి మిషనరీ సంస్థానాధిపతి రెండు ఆలయాలు కట్టించి కూలిబోధకులను ఏర్పరచి లేవీయులైన అసలు బోధకులు 7వనెల 15వ దినమును పర్ణశాలల పండుగ బైబిలు ప్రకారముగా ఆచరించుచున్నట్లుగా ఈ దొంగ మిషనరీ 8వ నెల 15వ దినమును ఆచరించుచున్నాడు. చూసారా! వీడి డూప్లికేట్ పండుగ తేదీ? అసలు పబడుగ 7వనెల 15వ దినమయితే, వీడి పండుగ 8వనెల 15వ తేదీ. అలా దారితప్పించాడు ఆనాటి ఇశ్రాయేలీయులను. ఈనాడు సాతాను సంస్థలన్నీ ఇదే విధముగా విశ్వాసులను దారి మళ్ళించారు. వీళ్ళ పండుగదినాలకు బైబిలు ఆధారాలు లేవు. ఉంటే చూపించమనండి. డిశెంబర్ 25న మెస్సీయ పుట్టలేదు. అది వీళ్ళ దొంగబోధ, శుక్రవారం మెస్సీయ చనిపోలేదు. ఆయన చనిపోయిన తేదీ, లేచిన తేదీ కూడా వీళ్ళకి తెలియదు.

పాఠకులైన మిమ్ములను ఒక ప్రశ్న అడగనివ్వండి. నేను మార్చి 17 శనివారం పుట్టాను. నా పుట్టినరోజు ప్రతీ సం॥రం శనివారమే వస్తుందా? మరి మెస్సీయ శుక్రవారం చనిపోయాడని అబద్ధాలు బోధిస్తున్న ఈ అబద్ధబోధకులందరికీ ఆయన మరణ దినం ప్రతీ సం॥రం శుక్రవారమే ఎలా వస్తుందో కొంచెం వివరించి చెప్పమనండి. చదువుకున్న వారికి జ్ఞానం లేదా? చదువులేనివాడికి దీనిని వివరించి చెప్పలేడా? వేదాంత విద్యనభ్యసించిన రెవరెండ్లకి బుర్ర ఎక్కడుంది? మెస్సీయ పస్కా పశువుగా మొదటినెల అంటే నీసాను లేక అబీబు 14వ తేదీన చనిపోయాడు. అబీబు 14 ప్రతీ సం॥ము శుక్రవారమే వస్తుందా? తేదీ బైబిలు చెప్తుండగా సాతానుగాడి దొంగబోధయైన వారమునకు ప్రాముఖ్యత ఏమిటి? లోకమంతా మోసపోలేదా? గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే మోసం కాదా? బైబిలు పండుగలు తెలియవు గాని బైబిలు బోధకుడు, క్రొత్తనిబంధనకీ పాతనిబంధనకీ తేడా తెలియనివాడు పాస్టర్. సోది చెప్పే సోదిగాళ్ళు సూపర్‌వైజర్లు అబద్ధాలు, మాయ, మోసం చేసేవాళ్ళు సంస్థానాధిపతులు అయ్యగార్లు, అమ్మగార్లు, నేను 25 సం॥రాల నుండి వెతుకుతున్నాను ఎవడైనా సత్యం చెప్పే బోధకుడు ఉన్నాడా అని? నాకు ఇంతవరకూ ఎవడూ కనబడలేదు. అడిగితే చెప్పరు నిజం చెప్పితే నమ్మరు. సాయంత్రం 6గం॥లనుండి మరుసటి సాయంత్రం 6 గం॥లకు ఒక రోజని బైబిలు చెప్తుంటే రాత్రి 12గం॥ల నుండి రోజట, ఈ అబద్ధాలు నిజం తెలిసిన మేమెలా నమ్మాలి?ఎలా నమ్మగలం? వాక్యానికి ఏదీ కలపకూడదు, తీయకూడదు అని చెప్తున్నారే? ఆ పని చేసేది వీరే గదా! పాతకాలంలో కొంతమంది తిండిబోతు బోధకులు ప్రజల్ని పాపాలకు పురికొలిపే వారట. వాళ్ళు పాపం చేయడం వలన వీళ్ళకి మాంసం దొరికేదట. "నా జనులు పాపపరిహార బలి మాంసమును (యాజకులు) తిందురు జనులు మరి అధికముగా పాపము చేయవలెనని వారు కోరుదురు" హోషేయ 4:8 రిఫరెన్సు బైబిలులో చదవండి. ఈ వాక్యం మీ బైబిల్లో అలా లేదులెండి. బైబిలు సొసైటీ వారిలోకూడా సాతాను పనిచేస్తూ ట్రాన్స్‌లేషన్ రూపంలో అర్థాలు మార్చేస్తున్నారు. అదే విధంగా నేడు పాస్టర్లు ప్రజలను తప్పుదారికి మళ్ళించి దండుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇలా ప్రజలు తప్పుదారిలో ఉంటే వాళ్ళకి కానుకలు, డబ్బు వస్తాయి కదా! క్రిస్మస్ పండుగ పేరున ఎంత దోచుకోవచ్చు? ఇలా అర్ధంకాని రీతిలో బోధకులు ప్రజలను తప్పుడు సిద్ధాంతాల దారిలో ఉంచి వీళ్ళు భ్రష్టబోధలు చెయ్యడమే గాక విశ్వాసులను భ్రష్టులుగా చేస్తున్నారు. నిజం చెప్పవలసిన బోధకుడే అబద్ధాలను బోధిస్తుంటే (కంచె చేను మేసేస్తుంటే) ఈ వ్యవస్థ ఎలా మారగలదు? పొట్టకూటికోసం అన్యాచారాలకు బానిసలై వాటిని ఆచరించడం వలన వాక్యమునకు ఏ విధమైన ప్రాముఖ్యత ఉండదు. వాక్యం నిరర్థకమైపోతుంది, మత్తయి 15:9. వ్యర్థారాధన చేస్తూ అబద్ధాలతో జీవిస్తూ పరలోకం ఎలా వెళ్ళగలరు? గనుక డిశెంబర్ 25 క్రిస్మస్ మనది కాదు, క్రొత్త సం॥ము జనవరి 1 మనది కాదు. సాతాను గాడి డూప్లికేట్ సంవత్సరం. వాడి డూప్లికేట్ పండుగకు బైబిలు రిఫరెన్సులు వాడుకోకండి. అది కలిపి చెరపడం అవ్వుతుంది.

వాక్యానికి వ్యతిరేకంగా జరిగే స్థలాలన్నీ ఆయన సంఘాలు కావు. ఆయన నామంలో సాతానుగాడి సంఘాలు మాత్రమే. యెషయా 4:1లోని స్త్రీల వంటి సంఘాలు ఈ ఏడుగురు స్త్రీలు (వీళ్ళు కన్యకలు కారు. ఆఖరికి బుద్ధిలేని కన్యకలు కూడా కాదు) ఒక్క పురుషుడైన మెస్సీయను పట్టుకొని, ఆయన పేరు చెప్పుకుంటూ వాళ్ళ అన్నము వాళ్ళ వస్త్రాలు వాళ్ళే సంపాదించుకుంటూ బ్రతికేస్తున్నారు. ఈ స్త్రీలు నేటి సంఘాలకు సాదృశ్యంగా ఉన్నారు. పేరుకి క్రైస్తవ సంఘాలే అందులో ఆయన లేడు. ఆయన బోధలేదు, ఆయన అధికారం లేదు. ఆయన యాజకులు లేరు. ఆయన వాక్యంలేదు. అంతా డూప్లికేట్. యరోబాము దేవాలయమువలె (1రాజులు 12:25-33) ఈ మిషను సంఘాలు ఉన్నాయి. అన్నీ మిషనులోనే దొరికేస్తున్నాయి. అటాచడ్ బాత్‌రూమ్ వలె అటాచడ్ నరకం కూడా ఈ మిషనులన్నిటికీ అమర్చబడి ఉంది. ఇది ఎవరికి కనిపిస్తుంది? ఆయన ఉగ్రత దినమందు సంస్థానాధిపతులను, సంస్థలో పనిచేస్తున్న సూపర్‌వైజర్లను, కూలిబోధకులను, సంస్థబోధల ద్వారా మోసపోయిన విశ్వాసులను అగ్నిగుండంలోకి త్రోసివేస్తాడు. అందుకే అబద్ధాలనుండి, అక్రమమునుండి బయటకు రండి. ఆరని అగ్నికి ఆహుతైపోకముందే సత్యాన్ని వెంబడించండి. బైబిల్లోని పండుగలను వెదకి వెంటాడండి. అబద్ధబోధకుల బారి నుండి వెడలి రండి.

# మీరు పొందిన బాప్తీస్మం
## వాక్యానుసారమేనా?

మారు మనస్సు పొందిన తరువాత మెట్టు బాప్తీస్మం. బాప్తీస్మము రక్షణలో ఒక భాగం (అ॥కార్య 2:40+ 1పేతురు 3:21) అయితే ఇక్కడ ఒక పెద్ద చిక్కుముడి ఉంది.బైబిలు ఏమి చెప్తుందో చూద్దాం. అ॥కార్య 4:12 ప్రకారం "ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను." అయితే అది ఏ నామము? తెలుగు బైబిల్లో యేసుక్రీస్తు అనీ, ఇంగ్లీష్‌బైబిల్లో జీసస్ క్రైస్ట్ అనీ, హిందీ బైబిల్లో ఈసామసీ అని ఉంది. ఇంతకీ ఆయన అసలు నామము ఏది? మీ పేరు ఏ భాషలోనూ మారనపుడు ఆయన పేరు ఎలా మారింది? ఎలా మారిపోతుంది? గనుక ఆయన అసలు నామం ఏమిటో తెల్సుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. రక్షణ ఆయన నామంలోనే ఉన్నది. ఆయన నామం మీరు ఎరుగకపోతే రక్షణ పోగొట్టుకున్నట్లే, ఆయన నామంలో బాప్తీస్మం పొందకపోతే రక్షించబడలేనట్లే లెక్క. యిర్మీయా 8:20లో వారివలె ఆఖరున ఏడవవలసివస్తుంది. రక్షింపబడకుండానే భ్రమపడ్డామని పశ్చాత్తాపపడినా ఉపయోగం ఉండదు.మీ డినామినేషన్లు, మిషను, మీ అనుకూల బోధకుల మాటలను ఒక ప్రక్కనబెట్టి అసలు బైబిలేమి చెప్తుందో పరిశీలించే మనసు మీకుంటే కొన్ని క్షణాలు నాతో ఆలోచించండి. నిజము మీకే అర్థం కాగలదు.మన బైబిలు **"ఆదిమ హెబ్రీ గ్రీకు భాషలలో నుండి భాషాంతరము చేయబడినది"** అని వ్రాయబడినది. హెబ్రీ గ్రీకు ఇంటర్‌లైనర్ బైబిలు పరిశీలిస్తే మనము ఉపయోగించే బైబిలు అనేకమైన తర్జుమా తప్పులతో నిండి ఉన్నట్లు, ముఖ్యంగా రక్షణ నామమైన ఆయన నామాన్ని తప్పుడు తర్జుమా చేసి దారిమళ్ళించినట్లు అర్థం అవుతుంది. ఉదాహరణకు:

| **హెబ్రీ బైబిల్** | | **తెలుగు బైబిల్** |
|---|---|---|
| యావె | అని ఉన్నచోట | యెహోవ / **ప్రభువు** |
| ఎలోహీం | అని ఉన్న చోట | దేవుడు |
| సర్వాధికారి | అనిఉన్నచోట | ప్రభువు |
| యషువ | అని ఉన్నచోట | యేసు |
| మెస్సీయ | అని ఉన్న చోట | క్రీస్తు |
| సమాజము | అని ఉన్నచోట | సంఘము |
| మ్రాను | అని ఉన్నచోట | సిలువ |

అని తప్పుడుగా మార్చినట్లు కనిపిస్తుంది. గనుక రక్షణ నామం మరుగునపడిపోయింది. హల్లెలూయ అంటే ఏమిటి అని అడిగితే ప్రకటన 19:2లో **ప్రభువు**ను స్తుతించుడి అని ఉంది. ఎవరీ **ప్రభువు**? యావె "య" అనే సంక్షిప్త నామం కలిగిన యావె. చూడండి:

The New King James Version Bible లో కీర్తనలు 68:4 అక్కడ **YAH** అని ఉంది YAH is the short form of YAHWEH

తెలుగు బైబిల్లో తప్పులు పట్టుకోవాలంటే క్రొత్తనిబంధనలో **ప్రభువు** అని వ్రాయబడినచోట యావె అని వ్రాయాలి. మనకు **ప్రభువు**/యావె ఒక్కడే ఉన్నాడు.(ఎఫెస్సీ 4:4-6) యావె తండ్రి, యషువ కుమారుడు అని బోధించు గుడ్డి బోధకుల్లారా, ఈ మర్మం మీరు ఎరుగక పొరబడ్డారు. మీ కళ్ళు తెరవబడలేదు. వాక్యం ద్వారా చూడండి. యెషయా 40:3వ వచనాన్ని ఉన్నది ఉన్నట్లుగా క్రొత్త నిబంధనలో తర్జుమా చేస్తే మత్తయి 3:3, మార్కు 1:3, లూకా 3:6, యోహాను 1:23 ఏ **ప్రభువు**కి యోహాను గారు మార్గం సరాళం చేస్తున్నాడు? యావెకి కాదని "అసెంబ్లీ ఆఫ్ యావె" అని పేరు పెట్టుకున్న ఎవరైనా చెప్పగలరా? యషువ అంటే యావె రక్షణ అని అర్థం. యావె యొక్క రక్షణ అనడం సాతాను బోధ It's not YAH's salvation. It is YAHWEH Salvation. Yahshua means Yahweh the Savior. యషువ అంటే యావె కుమారుడు అని బోధించడం దయ్యపు బోధ, గుడ్డివాని బోధ. బాప్తీస్మమిచ్చే యోహాను యావెకి మార్గం సరాళం చేస్తున్నాడు. యావె=యషువ. అందుకే యషువ మెస్సీయ నామమున బాప్తీస్మం పొంది రక్షణ పొందమని పేతురు హెచ్చరిస్తున్నాడు. అ॥కార్య 2:38-41, నేను ఆదిమ హెబ్రీ గ్రీకు బైబిలు ఆధారంగా వ్రాస్తున్నాను. ఒరిజినల్ బైబిలు నా దగ్గర ఉంది. దాని ఇంగ్లీష్ ట్రాన్స్‌లేషన్ బైబిలు కూడా నా దగ్గర ఉంది. రండి చూపిస్తాను. మీకు కావలిస్తే ఫొటోస్టాట్ కాపీలు తీసుకుని వెళ్ళండి. హెబ్రీ, గ్రీకు మేధావులు, చదవగలవారు ఉంటే రండి సత్యమేమిటో గ్రహించండి. ఆయన నామం అన్ని బాషలలోనూ "యషువ మెస్సీయ" యే భాష భాషకి దేశ దేశానికి ఆయన నామం మార్చే ఊసరవిల్లి కాదు. ఊసరవిల్లి లాంటి తర్జుమాదారుల రంగులు బయలుపడినందుకు సంతోషించి సత్యాన్ని గ్రహించి ఆయన రక్షణ నామంలో (యషువ మెస్సీయ) బాప్తీస్మం పొందండి.

నేను యేసు నామంలో బాప్తీస్మం పొందేసాను, త్రిత్వం నమ్మేవారి మీద నేను చాలా కరెక్టు అని భ్రమపడకండి. యషువ మెస్సీయ నామం సత్యమని ఋజువయ్యాక యేసునామంలో పొందడం తప్పే. అది చెల్లని బాప్తీస్మం. క్షమింపబడని పాపంలో ఉన్నట్లే లెక్క. యోహాను 15:22, హెబ్రీ 10:26,27.

నేను తండ్రి కుమార పరిశుద్ధాత్మలో ముంచుడు బాప్తీస్మం పొందాను చిలకరింపు వారి మీద నేను చాలా కరెక్టు, ఎందుకంటే యేసుక్రీస్తు 30వ సం॥లో బాప్తీస్మమిచ్చే యోహాను దగ్గర యొర్దాను నదిలో పొందాడు. నపుంసకుడు పెద్దవాడైనప్పుడే పొందాడు. ఆఖరికి సౌలుగారు దమస్కు రోడ్డులో పడిపోయాక అననీయ ద్వారా ముంచుడు బాప్తీస్మమే పొందాడు. గనుక నా బాప్తీస్మమే కరెక్ట్ అని భ్రమపడుతున్నవేమో? మోసంగా ముంచుడు బాప్తీస్మాలు ఇచ్చే మోసగాళ్ళు ఎంతో మంది ఉన్నారు. నీవు పొందిన దానిలో నామంలేదు. గనుక అది చెల్లదు అది అపోస్తులులెవరూ తండ్రి కుమార పరిశుద్ధాత్మలో ముంచి బాప్తీస్మం యివ్వలేదు. బైబిల్లో అలా యిచ్చినట్లు ఒక్క రిఫరెన్సు కూడా లేదు ఉంటే చూపించండి మత్తయి 28:19 అంటారా? **"నామములోనికి"** అని ఉంది జాగ్రత్తగా చదవండి తండ్రి కుమార పరిశుద్ధాత్మ యొక్క నామం ఏది? గనుక బిరుదుల్లో బాప్తీస్మం చెల్లదు. అందుకే అందరూ యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మములు పొందారు. చూడండి. చదవండి.

| | |
|---|---|
| 1. అ॥కార్య 2:38,41 | 3000 ప్రజలు పొందారు. |
| 2. అ॥కార్య 8:16 | సమరయులు పొందారు |
| 3. అ॥కార్య 10:48 | అన్యజనులు పొందారు |
| 4. అ॥కార్య 19:5 | యోహాను శిష్యులు పొందారు |
| 5. అ॥కార్య 22:16 | సౌలు పొందాడు (9:18) |
| 6. రోమా 6:3 | రోమీయులు పొందారు |
| 7. గలతీ 3:27 | గలతీయులు పొందారు |
| 8. అ॥కార్య 8:12 | పురుషులు/స్త్రీలు పొందారు |
| 9. అ॥కార్య 8:13 | సీమోను పొందాడు |
| 10. అ॥కార్య 8:38,39 | నపుంసకుడు పొందాడు |
| 11. అ॥కార్య 10:47,48 | కొర్నేలి యింటివారు పొందారు |
| 12. అ॥కార్య 16:14,15 | లూదియ పొందింది |
| 13. అ॥కార్య 16:30-33 | జైలు అధికారి పొందాడు |
| 14. 1కొరింథీ 1:15 | క్రిస్పు పొందాడు |
| 15. అ॥కార్య 18:8 | అనేకులైన కొరింథీయులు పొందారు |
| 16. 1కొరింథీ 1:15 | గాయి పొందాడు |
| 17. అ॥కార్య 18:24-26,28 | అపొల్లో పొందాడు |
| 18. 1కొరింథీ 1:16 | స్తెఫను ఇంటివారు పొందారు |

మొదటి శతాబ్దంలోని వారంతా ఆది అపోస్తులుల ద్వారా, వారి శిష్యుల ద్వారా యషువ మెస్సీయ నామమనే బాప్తీస్మములు పొందినట్లు హెబ్రీ, గ్రీకు బైబిలు ఋజువుపరుస్తుంది. కాదనే శక్తి ఎవరికైనా ఉన్నదా? ఉంటే వచ్చి చూపించండి. వాళ్ళంతా నీళ్ళలోకి దిగి సమాధిచేయబడినట్లుగా మునిగి బాప్తీస్మము పొందారని ఈ క్రింది వాక్యాలు ఋజువుచేయుచున్నవి. మత్తయి 3:6,16, మార్కు 1:8, లూకా 7:29, యోహాను 3:23, 4:1,2, అ॥కార్య 8:38,39 అంతే గాని చిప్పలో నీళ్ళు పోసుకుని చిలకరించలేదు. నీళ్ళలో అని బైబిలు చెప్తుంటే నీళ్ళతో అని సాతాను చేర్చింది. ఈ ఫుట్‌నోట్స్ చదవండి. మత్తయి 3:11, మార్కు 1:8, యోహాను 1:31,33 చూసారా నీళ్ళలో అనే దానికి కౌంటర్ నీళ్ళతో అంటే ఎలాగైనా ఫరవాలేదు మునిగినా ఫరవాలేదు చిలకరించుకున్నా ఫరవాలేదు అని మోసగించడానికి. చదువుకున్నవాడూ, చదువులేనివాడూ యోచన లేకుండానే జీవిస్తున్న రోజులివి. యిర్మీయాగారు చదువుకున్న వాళ్ళదగ్గరకెళ్ళి సువార్త చెప్పుదామనుకున్నాడట. చదువుకున్నవాళ్ళైతే కనీసం అర్థం చేసుకుంటారని, కాని ఆయన ఈ చదువుకున్న వారి గూర్చి ఏమి చెప్పాడో మీరే చదివి నాకు చెప్పండి. యిర్మీయా 5:4-6, ఎవరికీ బుర్రలేదు. బ్రెయిన్‌లెస్, ఎడ్యుకేటెడ్ బ్రూట్స్, అని అనుకుని నిరాశ చెందాడు. గనుక సహోదర సహోదరీల్లారా? జ్ఞానం కలిగి ఉండండి. సమస్తమూ పరిశీలించి మేలైన దానిని చేపట్టండి. మార్గాలలో నిలిచి మేలైన మార్గమేదో కనుగొని దానిలో పయనించండి. సంఘాలు, బోధకులు పరలోకం తీసుకువెళ్ళరు. వాక్యం తీసుకు వెళ్తుంది. గనుక వాక్యం కోసం ప్రయాసపడండి. యావె వాక్యం నిరాకరించిన వారికి జ్ఞానం ఉండదని బైబిలు చెప్తుంది (యిర్మీయా 8:9) ఇంతకీ మీరు పొందిన బాప్తీస్మం ఏమిటో చెక్ చేసుకోండి సరియైనది కాకపోతే నేడైనా యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మం పొంది మి పాపములను కడిగివేసుకోండి. మ్రానుమీద దొంగలా బాప్తీస్మం లేకుండానే పరలోకం వెళ్ళిపోగలమని భ్రమపడకండి. పెండ్లి వస్త్రం లేకుండానే విందులో కూర్చున్నా, పెండ్లి వారితో కలిసి నడిచినా బయటికి త్రోసివేయబడతావు జాగ్రత్త. గోధుమ గింజల మధ్య గురుగువైతే కోతకాలం నిన్ను నిర్ణయించి నరకానికి పంపించగలదు. గనుక చనిపోయిన వానిని పంపి రక్షించమని ఏడుస్తున్న ధనవంతుని వలె ఏడవక నీ ముందున్న "యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మం" గూర్చి ఆలోచించు అదే నీ రక్షణకు టిక్కెట్, నీ పాపాలను కడిగే బాప్తీస్మం.

అ॥కార్య 4:12 ప్రకారం ఎవని వలన రక్షణ కలుగదు, ఈ నామము (యషువ మెస్సీయ) వలననే రక్షణ పొందవలెను. సోదరా! సోదరీ, మీ బోధకులే ఈ నామంలో బాప్తీస్మం పొందలేదు, మీ బోధకులకే ఈ నామం తెలియదు. మీ బోధకులే ఈ నామమునకు వ్యతిరేకులు. వాళ్ళు యిచ్చిన బాప్తీస్మం మిమ్ములను ఎలా పరలోకం తీసుకెళ్ళగలదు? నేడైనా ఆలోచించండి. "యషువ మెస్సీయ" బాప్తీస్మం విషయంలో మీ కన్నులను తెరువజేయును గాక. షలోం.

# యావెజనుల నిరీక్షణ

**అంజూరపు చెట్లు పూయకుండినను, ద్రాక్షచెట్లు ఫలింపకపోయినను ఒలీవ చెట్లు కాపులేకయుండినను చేనెలోని పైరు పంటకు రాకపోయినను గొఱ్ఱెలు దొడ్డిలో లేకపోయినను సాలలో పశువులు లేకపోయినను నేను యావె యందు ఆనందించెదను. నా రక్షణకర్త యైన నా ఎలోహీం యందు నేను సంతోషించెదను. సర్వాధికారియగు యావె యే నాకు బలము. ఆయన నాకాళ్ళను లేడి కాళ్ళవలె చేయును. ఉన్నత స్థలముల మీద ఆయన నన్ను నడవజేయును.............................................. హబక్కూకు 3:17-19**

**అయిననూ యావె కొరకు నేను ఎదురు చూచెదను, రక్షణకర్తయగు నా ఎలోహీం కొరకు నేను కనిపెట్టియుందును, నా ఎలోహీం నా ప్రార్థన నాలకించును. నా శత్రువా, నా మీద అతిశయింపవద్దు. ..........................................................................................మీకా 7:7,8**

**అందుకతడు- మూర్ఖురాలు మాటలాడునట్లు నీవు మాట్లాడుచున్నావు; మనము ఎలోహీం వలన మేలు అనుభవించుదుమా, కీడును మనము అనుభవింపతగదా అనెను. ఈ సంగతులలో ఏ విషయమందును యోబు నోటిమాటతోనైనను పాపము చేయలేదు....................................యోబు 2:10**

# విశ్వాసము లేకుండా ఎలోహీంనకు ఇష్టుడై ఉండుట అసాధ్యము - 1

–బ్రదర్ పి. రాజు

విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవియున్నవనుటకు రుజువునై యున్నది. దానిని బట్టియే పెద్దలు సాక్ష్యము పొందిరి. ప్రపంచములు ఎలోహీం వాక్యము వలన నిర్మాణమైనవనియు, అందునుబట్టి దృశ్యమైనవి కనబడెడు పదార్ధములచే నిర్మింపబడలేదనియు విశ్వాసము చేత గ్రహించుకొనుచున్నాము. హెబ్రీ 11:1–3 భూమి పుట్టుక, విశ్వం అవిర్భావం గురించి ఎన్నో వాదనలు, విశ్వాసాలు ఉన్నాయి. అంతరిక్షంలో గొప్ప ప్రేలుడు (బిగ్‌బ్యాంగ్) సంభవించినప్పుడు భూమి ఏర్పడినదని శాస్త్రవేత్తల నమ్మకం. కాని ఏదో కనిపించని అదృశ్యశక్తి ఈ సృష్టి అంతటికి కారణమని ప్రజల నమ్మకం. ఆయన ఎవరో, ఏ విధంగా ఉంటాడో వీరికి తెలియక వీరి ఊహలకు, ఆలోచనలకు తట్టిన వివిధ రూపాలను మరియు ఈ సృష్టిలోని వివిధ వస్తువులను పూజిస్తున్నారు. అయితే ఈ విశ్వాన్ని వాటిలోని జీవరాశులను, జలరాసులను సృజించినవాడు ఎలోహీంయైన యావె అని మనం నమ్మడమే ఎలోహీం యందు మనం విశ్వాసం కలిగియుండుటకు ఋజువునై యున్నది. **ఆదియందు ఎలోహీం భూమ్యాకాశములను సృజించెను** అని పరిశుద్ధ గ్రంథములోని మొట్టమొదటి వాక్యము. ఎలోహీంయైన యావె ఆరుదినములలో భూమ్యాకాశములను, చెట్లను, జలచరములను, పక్షులను, పశువులను ఆఖరిగా నరుని సృజించాడు. ఇదంతయూ ఆయన ఒక్కడే జరిగించాడు. కాబట్టి ఈ సృష్టిలో ప్రతీ ప్రాణి ఆయన యందే విశ్వాసముంచి ఆయననే ఆరాధించాలన్నది ఎలోహీం యొక్క ఆజ్ఞ. నేను తప్ప వేరొక ఎలోహీం నీకు ఉండకూడదు. పైన ఆకాశమందే గాని క్రింది భూమియందే గాని భూమి క్రింద నీళ్ళయందే గాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు, వాటిని పూజింపకూడదు అని ఖండితంగా ఆజ్ఞాపించాడు. కాబట్టి ఏదో రూపమునుగాని, వస్తువులను గాని, మనుష్యులను గాని విగ్రహములుగా చేసికొని వాటిని దైవంగా పూజించకూడదు. ఎందుకంటే సర్వసృష్టికర్తయైన యావె ఆత్మరూపిగా ఉన్నాడు. ఆత్మ కంటికి కనబడదు. నేటికి కొంతమంది ఎలోహీం లేడు, ఉంటే మాకు కనబడమను అని వాదిస్తుంటారు. ఇది మహా పాపం. మనం నివసించే భూమి కాని, పైనున్న ఆకాశము గాని, నక్షత్రాలు, గ్రహాలు కాని వీటి పరిమాణం అంతు లేకుండా ఉంది. మరి వీటన్నింటిని సృజించినవాని పరిమాణం ఇంకా ఎక్కువ ఉండే అవకాశం ఉంది కదా! యావె వెలుగై యున్నాడు. దహించు అగ్నియై ఉన్నాడు. అని వాక్యం చెబుతున్నది. ఆయన సృజించిన సూర్యుడు మనం నివసించే భూమికి కొన్ని కోట్ల మైళ్ళ దూరంలో ఉన్నాడు. అంత దూరంలో ఉన్న సూర్యున్ని నిదానించి ఒక నిమిషం పాటు చూడలేక కళ్ళుమూసుకొంటాం. మరి సూర్యున్ని మించిన తేజస్సుతో ఉన్న ఎలోహీం ప్రత్యక్షమైతే మన పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకోండి. ఆయన సేవకుడైన మోషే ఎలోహీంను చూడాలని కోరినప్పుడు ఏ నరుడును నన్ను చూచి బ్రదుకడు అని చెప్పి తనయొక్క మహిమలో అతి కొద్ది భాగమును బండసందులోనుండి మోషేను చూడనిచ్చెను. అదే విధంగా తనయందు విశ్వాసముంచిన వారిని పట్టుకొని బంధించి, చెఱసాలలో పెట్టుటకు బయలు వెళ్ళిన సౌలునకు దమస్కుమార్గంలో యావె వెలుగులో ప్రత్యక్షమయ్యేసరికి ఆ వెలుగు ప్రభావానికి సౌలు చూపుకోల్పోయాడు. మరలా అననీయ ప్రార్థిస్తే గాని అతనికి చూపురాలేదు. కాబట్టి ఏ నరుడు శరీరముతో ఎలోహీంను చూచుట అసాధ్యం! కొంతమంది భక్తులను మాత్రము వారిని ఆత్మవశులునుగా చేసి వారికి తన మహిమా ప్రభావములను అగపరిచాడు. యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు, దానియేలు, యోహాను మొదలైనవారు ఆత్మవశులై ఎలోహీంయైన యావె రూపమును మహిమా ప్రభావాలను, సెరపులు, కెరూబులును ఇతర దూతలను చూడగలిగినారు. అంతే గాకుండా వీరికి భవిష్యత్ కాలంలో సంభవించబోయే అనేక ముఖ్య సంఘటనలను ఎలోహీంయైన యావె దర్శనరూపంలో చూపించుట జరిగింది. ఆయా కాలాలలో అవి ఖచ్చితంగా నెరవేరినాయి. ఆయనను ఆకాశ, మహాకాశములు పట్టజాలవు (1రాజులు 8:27) కాబట్టి ఆయన ఈ లోకంలో ఏదో ఒక చోట మాత్రమే ఉండువాడు కాదు. గాలి భూమిని ఆవరించియున్నట్లు ఈ సృష్టి అంతటిని ఆయన ఆవరించియున్నాడు. (యిర్మీయా 23:24). అలాంటి సర్వశక్తిమంతుడైన ఎలోహీం యైన యావెను ఎఱుగుటయే మానవ జన్మకు సార్ధకత. ఆయనను మనంతట మనము తెలిసికొనలేము గాని ఆయన కృపవలననే మనం ఆయనను గురించి తెలుసుకోగలము మరియు ఆయన యందు విశ్వసించగలము అని అపోస్తలుడైన సౌలు ప్రకటిస్తున్నాడు (1కొరింధీ 12:9). ఎలోహీం యందు విశ్వసించువాడు ఆయనను వెదకువారికి తగిన ఫలము దయచేయువాడని నమ్మాలి. హెబ్రీ 11:6. అలా నమ్మడమే నీతి. పూర్వకాలమునుండి ఎందరో మనుషులు ఆయనను విశ్వసించడం ద్వారా నీతిమంతులుగా తీర్చబడ్డారు. తద్వారా ఎన్నో మేలులు పొందారు. నీతిమంతుడైన హేబేలు మొదలుకొని నేటికాలం వరకు ఎందరో ఎలోహీంయైన యావె యందు విశ్వసించినవారు ఉన్నారు. వారిలో కొందరు ముఖ్యులను గురించి చూద్దాం. తన తరమువారిలో నోవాహు ఒక్కడే నీతిమంతుడుగా ఎలోహీం యైన యావె చేత గుర్తించబడ్డాడు. పాపముతో నిండిన లోకాన్ని నాశనం చేయడానికి భూమిమీదకు జలప్రళయం రప్పింపబోవుచున్నానని చెప్పిన యావె మాటయందు విశ్వాసముంచి లోకుల హేళనను పట్టించుకోకుండా తను, తనయింటివారి రక్షణ నిమిత్తం ఎంతో ఓపికతో ఓడను సిద్ధం చేసుకున్నాడు. చివరకు గొప్ప జల ప్రళయం వచ్చింది. అంతా సర్వనాశనమయ్యింది. నోవహు విశ్వాసమును బట్టి నోవహును అతని యింటివారందరూ, ఓడలోనున్న సమస్త జీవరాశులు రక్షించబడ్డాయి. "విశ్వాసం" అన్న మాట రాగానే టక్కున గుర్తుకువచ్చేవారు "అబ్రహాము". విగ్రహారాధికుడైన అబ్రహాము తనను పిలిచిన ఎలోహీం యైన యావె యందు విశ్వాసముంచి ఆయన ఎక్కడకు వెళ్ళమంటే అక్కడకు వెళ్ళాడు. ఏమి చేయమంటే అది చేసాడు. అబ్రహాము విశ్వాసం వల్లే నీతిమంతుడయ్యాడు. అబ్రహామునుబట్టి లోతు రక్షించబడ్డాడు. సంతానం లేని ముదుసలి అయిన సరే, నీ సంతానాన్ని ఆకాశములోని నక్షత్రాలవలె, ఇసుకరేణువుల వలె విస్తరింపజేస్తానని వాగ్ధానం చేసిన యావె యందు విశ్వాసం ఉంచి చాలాకాలం నిరీక్షించాడు. చివరకు నూరు సంవత్సరాల వయస్సులో ఇస్సాకును కన్నాడు. ఆ తర్వాత అబ్రహాము యొక్క విశ్వాసానికి గొప్ప పరీక్ష ఎదురైంది. తన ఒక్కగానొక్క కుమారుణ్ణి యావె తనకు బలిగా అర్పించమన్నాడు. అప్పుడు అబ్రహాము ఏ మాత్రం సంకోచించకుండా ఇస్సాకును బలియివ్వబోయాడు. అతని విశ్వాసమునుబట్టి ఇస్సాకును దక్కించుకున్నాడు. విశ్వాసులకు మాదిరిగా ఉన్నాడు. అంతేగాకుండా అబ్రహాము కాలము మొదలుకొని తరతరాలుగా ఎలోహీంయైన యావెయందు విశ్వాసముంచిన ప్రతీ ఒక్కరికి అబ్రహాము తండ్రి అయినాడు. ఆ విధంగా అతని సంతానాన్ని ఆకాశనక్షత్రాలవలెను, ఇసుకరేణువుల వలెను విస్తరింపచేస్తానన్న వాగ్ధానాన్ని ఎలోహీంయైన యావె నెరవేర్చాడు. ఎలోహీం యిల్లంతటిలో నమ్మకమైనవాడుగా పేరుపొందిన గొప్ప ప్రవక్త మోషే పుట్టినప్పుడు యిస్రాయేలీయులలో మగపిల్లవాడు లేకుండా హత్య చేయబడుచున్న రోజులలో మోషే తల్లిదండ్రులు విశ్వాసమునుబట్టి రాజాజ్ఞకు భయపడక మూడు మాసాలు అతనిని దాచిపెట్టారు. మోషే పెద్దవాడైనప్పుడు విశ్వాసమునుబట్టి రాజభోగము అనుభవించుటకంటె ఎలోహీం ప్రజలతో శ్రమపడుట మేలని యోచించాడు. విశ్వాసమునుబట్టి తనకు కలుగబోవు బహుమానము ముందు దృష్టియుంచి, అదృశ్యుడైనవానిని చూచుచున్నట్టు రాజాగ్రహమునకు భయపడక ఐగుప్తు విడిచిపోయెను. మోషే విశ్వాసమునుబట్టి ఎలోహీంయైన యావె మోషే ద్వారా గొప్ప అద్భుతాలు, మహాశ్చర్యకార్యాలు జరిగించాడు. ఇశ్రాయేలీయుల చరిత్రలో ఒక గొప్ప ప్రవక్తగా, నాయకుడుగా, సర్వమానవాళి భూమ్యాకాశాలు ఉన్నంతకాలం ఆచరించవలసిన విధులు, కట్టడలతో కూడిన ధర్మశాస్త్రాన్ని యావె వద్దనుండి తెచ్చినవాడిగా, భూమిమీద ఉన్న వారందరికెల్ల మిక్కిలి సాత్వికుడిగా నిలిచిపోయాడు. ఇశ్రాయేలీయులు విశ్వాసమునుబట్టి పొడినేలమీద నడిచినట్లు ఎఱ్ఱసముద్రములో బడి నడిచిపోయిరి. ఐగుప్తీయులు అలాగు చేయజూచి మునిగిపోయారు. విశ్వాసమునుబట్టి యెరికో గోడలు కూలిపోయాయి. యావెయందలి విశ్వాసము చేత ఐగుప్తు నుండి బయలుదేరినది మొదలుకొని కనానుకు చేరువరకు మోషేకు విధేయుడగుటవల్ల మోషే తర్వాత ఇశ్రాయేలీయుల మీద నాయకుడుగా నియమించబడ్డాడు యెహోషువ. యావె యందలి విశ్వాసం చేత రాజులను, రాజ్యాలను జయించి, ఎదురులేని నాయకుడిగా చెలామణి అయ్యాడు. సూర్యున్ని ఆపగలిగిన విశ్వాసం యెహోషువది. లక్షలాది ప్రజలు ఏ దేవతలను సేవించినా సరే తానును తన యింటివారును యావెను మాత్రమే సేవించెదమని తేల్చి చెప్పిన డైనమిక్ లీడర్ ఇశ్రాయేలీయుల న్యాయాధిపతి యెహోషువ!!

యావె హృదయానుసారుడును, ఇశ్రాయేలీయుల రాజైన దావీదు బాల్యం నుండి యావె యందలి భయభక్తులు కలవాడు. "యావె నా కాపరి నాకు లేమి కలుగదు" అని విశ్వాసంతో ఉండేవాడు. ఆ విశ్వాసంతోనే బాలుడైన దావీదు ఒకసారి సింహంతో మరోసారి ఎలుగుబంటితో తలపడ్డాడు. తను నిత్యము సేవించుచున్న ఎలోహీంయైన యావె యొక్క స్వకీయ జనాంగాన్ని తృణీకరించుచూ నలుబది రోజులుగా ఇశ్రాయేలు సైన్యానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న భీకరాకారుడైన గొల్యాతును ఒంటరిగా ఎదుర్కొని, వానిని చంపి తన ప్రజలను, దేశాన్ని ఫిలిష్తీయుల బారినుండి రక్షించిన విశ్వాసపరుడు దావీదు.

భూమిమీద అతని వంటి నీతిమంతుడు లేడని స్వయంగా యావె చేత సాక్ష్యం పొందిన యోబు గొప్ప విశ్వాసవంతుడు. సహనవంతుడు. అనేక పశువులను, దాసదాసీలను, పొలములను కల్గి గొప్ప ఆస్థిపరుడైన యోబు, సాతాను చేత శోధించబడి తనకు కలిగినదంతయూ పోగొట్టుకొని, కన్నబిడ్డలు చనిపోయినా, చివరకు కట్టుకున్న భార్య ఎలోహీంను దూషించమన్న వాటన్నింటిని సహించాడు. శరీరంనిండా కురుపులతో బాధపడుతూ కూడా యావె యందు విశ్వాసముంచాడు. చివరకు విశ్వాస ఫలితంగా పోగొట్టుకున్నదానికన్నా రెట్టింపు పశువులను ఆస్థిని దక్కించుకున్నాడు. కుమారులను, కుమార్తెలను పొందాడు. ఈ లోకంలో మనం సర్వమూ పోగొట్టుకున్నా ఎలోహీం యైన యావె యందు స్థిరమైన విశ్వాసముంచితే తిరిగి అన్ని దక్కించుకుంటామనడానికి యోబు జీవితం నిదర్శనం. (1) ఇంకా ఇస్సాకు, యాకోబు, యోసేపు మొదలగు పితరులు ఎలోహీం యందు విశ్వాసముంచిన వారిలో ప్రముఖులు. ఇకను ఏమి చెప్పుదును? గిద్యోను, బారాకు, సమ్సోను, యెఫ్తా, దావీదు, సమూయేలను వారిని గూర్చియు, ప్రవక్తలను గూర్చియు వివరించుటకు సమయం చాలదు. వారు విశ్వాసము ద్వారా రాజ్యములను జయించిరి. వాగ్ధానములను పొందిరి; సింహముల నోళ్ళను మూసిరి; అగ్నిబలమును చల్లార్చిరి; ఖడ్గధారను తప్పించుకొనిరి; బలహీనులుగా ఉండి బలపరచబడిరి; యుద్ధములో పరాక్రమశాలురైరి; అన్యుల సేనలను పారదోలిరి. స్త్రీలు మృతులైన తమ వారిని పునరుత్థానము వలన మరల పొందిరి.
(హెబ్రీ 11వ అధ్యాయం). ఆత్మరూపియైన యావె శరీరధారిగా లోకంలో జీవించిన కాలంలో ఆయనయందు విశ్వాసముంచిన ఇశ్రాయేలీయులేమి, అన్యులేమి అనేక మేలులు పొందారు. వారిలో కొంతమందిని చూద్దాం.

1. శతాధిపతి విశ్వాసమును బట్టి అతని దాసుడు స్వస్థపరచబడ్డాడు....................మత్తయి 8:5–13
2. ఒక అధికారి విశ్వాసమును బట్టి అతని చనిపోయిన కుమార్తె మరల జీవించింది.... మత్తయి 9:18–26
3. 12 ఏళ్ళనుండి రక్తస్రావం చేత బాధపడుచున్న స్త్రీ తన విశ్వాసమునుబట్టి బాగుపడింది..........మత్తయి 9:18–26
4. యషువ మెస్సీయ దావీదు కుమారుడని విశ్వసించిన ప్రకారం యిద్దరు గ్రుడ్డివారు స్వస్థత పొందారు మత్తయి 9:27–31
5. పక్షవాయువు గల వ్యక్తి స్వస్థత పొందుట..........................................మత్తయి 5:17–20

ప్రియ సహోదరులారా! ప్రస్తుత కాలములో అన్నిటికంటే ముఖ్యముగా మనం విశ్వసించవలసిన విషయం ఏమిటంటే సర్వశక్తిమంతుడును ఆత్మరూపియైన యావె శరీరధారిగా భూమిమీద నివసించెను అనునది. ఈ సత్యము నమ్మదగినదియు, పూర్ణాంగీకారమునకు యోగ్యమునై యున్నదని అపోస్తలుడైన సౌలు ప్రకటిస్తున్నాడు. యషువ మెస్సీయ మ్రాను మీద తన నిర్ధోషమైన రక్తం చిందించి ఆ రక్తం ద్వారా సర్వమానవాళిని వారి పాపములనుండి విమోచించాడు. తద్వారా నిత్యజీవానికి మార్గం సిద్ధం చేశాడు. ఆయన మరణించి తిరిగిలేచి ఏ విధంగా పరలోకానికి ఆరోహణుడైనాడో ఆయన యందు విశ్వాసముంచిన వారందరునూ మరణించిననూ తిరిగి లేచి ఆయనతోపాటు సదాకాలం జీవిస్తారు. ఈ విధంగా మనం నమ్మకపోతే మేము ప్రకటించుట వ్యర్థమే, మీరు విశ్వసించుట వ్యర్థమే అని అపోస్తలుడైన సౌలు హెచ్చరిస్తున్నాడు. ఎలోహీం యైన యావె విశ్వాసమూలముగా అన్యజనులను నీతిమంతులునుగా తీర్చు లేఖనము చెప్పుచున్నది. ఆ నీతి మనలకు (అన్యజనులకు) యషువ మెస్సీయ నందలి విశ్వాసం వలననే కలుగుచున్నదని సౌలు గలతీయులకు రాసిన పత్రికలో స్పష్టం చేయుచున్నాడు. ఈ మధ్య అన్యజనులలో కొందరు వదరుబోతులు యషువ మెస్సీయకు వ్యతిరేకముగా బయలుదేరి ఆయన ఇంకా జన్మించలేదంటున్నారు. ఎలోహీం యైన యావె ఇశ్రాయేలీయులకు గ్రుడ్డితనం కలుగజేసి అన్యజనుల రక్షణార్థమై ఆయన ఈ లోకానికి శరీరధారియై యషువ మెస్సీయగా అవతరించాడు. ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను. ఆయనను వారు అంగీకరించలేదు. ఇశ్రాయేలీయుల యావె యందలి భక్తిహీనతవల్ల, యషువ మెస్సీయను తమ సొంత రక్షకుడిగా అంగీకరించరో వారు యావె తీక్షణమైన ఉగ్రతకు బలి అవుతారు.

విశ్వాసం అనునది కృపావరములలో ఒకటి. (1కొరింధీ 12:9) మనకు మనమే ఎలోహీంను కనుగొనలేదు గాని ఆయన యొక్క కృపవలననే ఎలోహీం నందు మనం విశ్వసించగల్గుచున్నాము. "విశ్వాసం" అనేది చాలా శక్తివంతమైనది. "నీతిమంతుడు విశ్వాసమూలంగా జీవించును." అన్న లేఖనం ఆధారం చేసుకొని డా. మార్టిన్ లూథర్ పోప్‌కు వ్యతిరేఖముగా పోరాడి ఎంతోమందిని పోప్ సృష్టించిన అజ్ఞానందకారమునుండి వాక్యపు వెలుగులోనికి నడిపించాడు. మొదటి శతాబ్దమునుండి ఎంతోమంది అన్యజనులు యషువ మెస్సీయ నందు విశ్వాసముంచుటవలన హతసాక్షులయ్యారు. వారి త్యాగఫలితము భావితరాల విశ్వాసానికి స్ఫూర్తి అయింది.

"మీకు ఎలోహీం వాక్యము బోధించి మీపైని నాయకులుగా ఉన్నవారిని జ్ఞాపకం చేసుకొని, వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు, వారి విశ్వాసమును అనుసరించుడి." (హెబ్రీ 13:7). సహోదరులారా! పితరుల కాలమునుండియు ప్రవక్తలేమి, యాజకులేమి, అపోస్తలులేమి ఆయన సేవచేసిన ప్రతీఒక్కరు పరమతండ్రియందు పూర్తిగా విశ్వాసముంచి, పరమతండ్రి వారికి ఆజ్ఞాపించిన విధంగా నడుచుకొనేవారు. పరమతండ్రి తన భక్తులను కాపాడుచూ, వారికి కావల్సినవన్నీ సమృద్ధిగా దయచేసేవాడు. నేడుకూడా ఆయన సత్యవాక్యమును చేపట్టి ఆయనను ప్రకటించు సేవకులు లోకమంతటా ఉన్నారు. వారిని మనం గుర్తించి అటువంటి సువార్తికులు విశ్వాసమును మనం కలిగి ఉండాలి. ఒకవేళ మనం ఏమీ లేని వారమైననూ, మనం ఎలోహీం నందు విశ్వాసముంచితే పరలోకరాజ్యములో ప్రవేశిస్తామని లాజరు ఉదంతం మనకు తెలియజేయుచున్నది. పరమతండ్రి యొక్క అనుగ్రహానికి పాత్రులై విస్తారంగా ఆశీర్వదింపబడిన తర్వాత ఆయనను మరిచిపోతే ఏమీ అనుభవించడానికి లేకుండా ప్రాణం ఉండదు సరికదా ఆరని నరకాగ్నిలో యుగయుగములు బాధపడతామనడానికి ధనవంతుని ఉపమానం వల్ల అర్థమవుతుంది. మనకు సమృద్ధిగా ఉన్నప్పటికంటె కొరతగా ఉన్నప్పుడే ఎక్కువ విశ్వాసం కలిగి ఉండాలి. అదే నిజమైన విశ్వాసం! అంజూరపు చెట్లు పూయకుండినను, ద్రాక్షచెట్లు ఫలింపక పోయిననూ, ఒలీవ చెట్లు కాపులేక యుండిననూ, చేనిలోని పైరు పంటకు రాకపోయిననూ గొఱ్ఱెలు దొడ్డిలో లేకపోయినన సాలలో పశువులు లేకపోయినను నేను యావె యందు ఆనందించెదను. నా రక్షణకర్తయైన నా ఎలోహీంనందు నేను సంషించెదను. (మత్తయి 3:17,18)

చివరకు సహోదరులారా! ఈ లోకంలో జీవించినంతకాలం మనం ఎవరికీ భయపడకుండా దేనికీ చింతపడకుండా ఉండుటకు ఎలోహీంయైన యావె యందు పరిపూర్ణ విశ్వాసముంచాలి–నిన్ను ఏ మాత్రమును విడువను నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనే చెప్పెను గదా. కాబట్టి ఎలోహీం నాకు సహాయుడు. నేను భయపడను. నరమాత్రుడు నాకేమి చేయగలడు? అని మంచి ధైర్యంతో చెప్పగలవారమై యున్నాము. (హెబ్రీ 13:5,6). ఈ లోకంలో మనం జీవించినంతకాలం మనము సర్వసృష్టికర్తయైన యావె యందు విశ్వాసముంచి ఆయన రాజ్యమును నీతిని వెదకితే అప్పుడు మనకు కావల్సినవన్నీ ఆయన మనకు తప్పక అనుగ్రహిస్తానని వాగ్ధానం చేయుచున్నాడు. కాబట్టి యావె యందు విశ్వాసముంచిన మనం ఆయన నీతిని వెదకాలి. ఆయన ఆజ్ఞలను, కట్టడలను పాటించినప్పుడే నీతి కలుగుతుంది. మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే ఎలోహీంను ప్రేమించుట. (1యోహాను 5:3). క్రియలు లేని విశ్వాసం మృతం అని యాకోబు భక్తుడు సెలవిస్తున్నాడు. పరిశుద్ధ గ్రంథంలో పేర్కొన్న విశ్వాసపరులైన భక్తులందరూ యావె యొక్క ఆజ్ఞలు, కట్టడలను శ్రద్ధగా పాటించినవారే. మనం కూడా వారిబాటలోనే నడవాలి. మనకు బాధలు వచ్చినా, రోగాలు వచ్చినా, శత్రువులు ఎదురైనా మనం విశ్వాసంతో ప్రార్థిస్తే అవన్నియు తొలగిపోతాయి. విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరచును అని యాకోబు భక్తుడు స్పష్టం చేస్తున్నాడు. మీకు ఆవగింజంత విశ్వాసముంటే మీరు ఏది చెప్తే అది జరుగుతుందని యషువ మెస్సీయ హామీ ఇస్తున్నాడు.

అపవాదియైన సాతాను యషువ మెస్సీయ నందు విశ్వాసముంచిన వారి యందే దృష్టి పెడుతున్నాడు. వారిని ఎలాగైనా వారి విశ్వాసమునుండి తొలగించడానికి అనేక కుయుక్తులు పన్నుతున్నాడు. అయితే ఆ విశ్వాసమునే మనం ఆయుధంగా చేసుకొని వాడి కుయుక్తుల్ని త్రిప్పి కొట్టాలి. ఇవన్నియు గాక "విశ్వాసమను" డాలు పట్టుకొనుడి. దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు. (ఎఫెసీ 6:16)
– ఇక కాలము బహు కొంచెముగా ఉన్నది. వచ్చుచున్నవాడు ఆలస్యం చేయక వచ్చును. నా యెదుట నీతిమంతుడైన వాడు విశ్వాసమూలముగా జీవించును గాని అతడు వెనుక తీసిన యెడల అతనియందు నా ఆత్మకు సంతోషముండదు. అయితే మనము నశించుటకు వెనుకతీయువారము కాము గాని ఆత్మను రక్షించుకొనుటకు "విశ్వాసము" కలిగినవారమై యున్నాము. సహోదరులారా! శ్రమయైనను, నిందయైనను, బాధయైననూ, కరువైననూ, ఖడ్గమైననూ మనలను మెస్సీయ యొక్క ప్రేమనుండి మనలను వేరుచేయజాలదు. కాబట్టి విశ్వాసమునకు కర్తయూ దానిని కొనసాగించు వాడునైన యషువ వైపు చూచుచూ మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము.

సర్వలోక నివాసులారా! సమస్త విశ్వానికి సృష్టికర్త ఒక్కడే. ఆయనే ఎలోహీం అయిన "యావె". "భూదిగంతముల నివాసులారా, నా వైపు చూచి రక్షణ పొందుడి. ఎలోహీంను నేనే. మరి యే ఎలోహీంను లేడు" అని యావె పిలుచుచున్నాడు. మరి ప్రతీ ఒక్కరు ఆ పిలుపునకు లోబడి ఆయనయందు విశ్వాసము ఉంచుడి. అప్పుడు మీరు రక్షింపబడుదురు..............................................................షలోం!!

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved